Crime News
# ది క్రైమ్ న్యూస్
తెలుగు దినపత్రిక

గురువారం 30 జనవరి 2025 | తెలంగాణ ప్రాంతీయం | పేజీలు : 08



### జంతు సంరక్షణపై ప్రతి ఒక్కరూ
## అవగాహన కలిగి ఉండాలి
### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్) :**
జంతు సంరక్షణకు పాటించాల్సిన నిబంధనలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని, నిబంధనల మేరకు జంతువులను సంరక్షించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షఅన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో జంతు సంరక్షణ చర్యలపై రూపొందించిన పోస్టర్ ను ఆవిష్కరించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ జంతు సంరక్షణకు భారత ప్రభుత్వం జాతీయ జంతు కళ్యాణ మండలిని (ఎనిమల్ వెల్ఫేర్ బోర్డ్ ఆఫ్ ఇండియా) ను స్థాపించిందని, వీధి కుక్కలు జంతువుల పట్ల సానుభూతితో వ్యవహరించాలని కలెక్టర్ తెలిపారు.కుక్క కాటుకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, కుక్క ఒకవేళ కరిస్తే వెంటనే తీసుకోవాల్సిన ప్రథమ చికిత్స పై విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 51ఏ,జి ప్రకారం అడవులు, సరస్సులు, నదులు వన్యప్రాణులతో సహా సహజ పర్యావరణాన్ని రక్షించడం, జీవుల పట్ల కరుణ కలిగి ఉండడం ప్రతి పౌరుడి కర్తవ్యం అని కలెక్టర్ తెలిపారు.పెంపుడు జంతువులకు తప్పకుండా క్రమం తప్పకుండా టీకాలు వేయించాలని, వాటిని నిర్దయగా బయట వదిలి వేయవద్దని, పశువులను ఇతర జంతువులను, పక్షులను రవాణా చేసే సమయంలో తప్పనిసరిగా జంతు రవాణా నిబంధనలు పాటించాలని, వన్యప్రాణులను చూస్తే వెంటనే అటవీశాఖ అధికారులకు సమాచారం అందించి వాటిని సురక్షిత అటవీ ప్రాంతానికి తరలించుటకు సహకరించాలని కలెక్టర్ తెలిపారు. వీధి కుక్కలను చంపుట వేరే ప్రాంతాలకు తరలించుట, హింసించుట నేరమని, జంతు సంరక్షణ కొరకు సేవ చేయు వారికి, స్వచ్ఛంద సంస్థలకు ప్రతి పౌరుడు సహకరించాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి శంకర్ , జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కొనసా...గుతున్న పనులు

- **నత్త నడకన గుంపుల-తనుగుల రహదారి పనులు**
- **ఎగిసిపడుతున్న కంకర దుమ్ము**
- **దారి కనిపించక పలు ప్రమాదాలు**
- **చోద్యం చూస్తున్న నాయకులు...**

**పట్టించుకోని అధికారులు**



- వివరాలు 2లో



### చదువుతోపాటు విలువలతో కూడిన
## వ్యక్తిత్వాన్ని సంపాదించుకోవాలి
- **ఐటీ మంత్రి దుద్దుల్ల శ్రీధర్ బాబు**





**మేడ్చల్ జిల్లా, శామీర్ పేట, బుధవారం 29 (ది క్రైమ్ న్యూస్) :**
చదువుతోపాటు విలువలతో కూడిన వ్యక్తిత్వాన్ని సంపాదించుకోవాలని విద్యార్థులకు ఐటీ మంత్రి దుద్దుల్ల శ్రీధర్ బాబు బోధించారు బుధవారం ఘట్కేసర్ మండలంలోని ప్రతాప సింగారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన వార్షికోత్సవానికి మంత్రి శ్రీధర్ బాబు. పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ఎమ్మెల్యే మల్లారెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన గావించారు చదువుతోనే విద్యార్థులకు బంగారు భవిష్యత్తు ఏర్పడుతుందని అందుకు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు వారిని వెన్నంటి ఉండి ప్రోత్సహించాలని తెలిపారు ఈ పోటీ ప్రపంచంలో నైపుణ్యంతో చిత్తశుద్ధి కృతనిశ్చయంతో చిన్నారులు ముందుండాలని కోరారు అనంతరం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో ఇన్ఫ్రాస్ట్రక్చర్ అన్ని సౌకర్యాలు అందించడం జరుగుతుందని వీటిని వినియోగించుకుని విద్యార్థులు రేపటి భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్ది కోవాలని కోరారు స్కూల్ ప్రధానోపాధ్యాయులు రవికుమార్ ప్రజాప్రతినిధులకు జిల్లా కలెక్టర్ డీఈవో అందరికీ స్వాగతం పలికారు విద్యార్థులు చేసిన నృత్య కార్యక్రమాలు ఆహుతులను ఎంతగానో అలరించాయి.

### చదువుతోపాటు
## క్రీడలను ప్రవేశపెట్టి ప్రోత్సహించాలి

- **స్పోర్ట్స్ స్కూల్‌లో రాకెట్ క్రీడలను ప్రవేశపెట్టి ఆ దిశగా విద్యార్థులను ప్రోత్సహించాలి**
- **మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు గౌతం**



**శామీర్ పేట, బుధవారం 29 (ది క్రైమ్ న్యూస్) :**
చదువుతోపాటు పాటు క్రీడలను ప్రోత్సహించాలని, క్రీడలలో కూడా విద్యార్థులు రాణించాలని మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు గౌతం అన్నారు. బుధవారం హకీంపేట్ లోని తెలంగాణ స్టేట్ స్పోర్ట్స్ స్కూల్ ను జిల్లా కలెక్టరు గౌతం సందర్శించారు.ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ స్పోర్ట్స్ స్కూల్ లో రాకెట్ క్రీడలను ప్రవేశపెట్టి ఆ దిశగా విద్యార్థులను ప్రోత్సహించాలని స్కూల్ స్పెషల్ ఆఫీసర్ కు సూచించారు. టెన్నీస్, బ్యాడ్ మెంటన్, టేబుల్ టెన్నిస్ వంటి రాకెట్ క్రీడలను తెలంగాణ స్టేట్ స్పోర్ట్స్ స్కూల్ లో స్పెషల్ ఆఫీసర్ కు కలెక్టరు సూచించారు. స్కూలులో ఎంత మంది విద్యార్థులు ఉన్నారని, వారికి విద్యతోపాటు క్రీడలను ఏవిధంగా నేర్పిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. స్కూలులో గల విద్యార్థుల తరగతి గదులు, క్రీడల ప్రాక్టీస్ హాలులను, గ్రౌండ్స్, డైనింగ్ హాల్, కలియ తిరిగి పరిశీలించారు. విద్యార్థులకు అందించే మెనూ చార్టును పరిశీలించి మెను ప్రకారం విద్యార్థులను భోనజం అందిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. క్రీడల ప్రాక్టీస్ హాల్ లో పరికరాలను పరిశీలించి వాటి గురించి అడిగి తెలుసకున్నారు. ఓపెన్ - మిగితా 2లో

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
## దిష్టిబొమ్మ దహనం



- **అర్బన్ నక్సలైట్ గా దేశద్రోహం కేసున్న గద్దర్ కు అవార్డు ఎలా సిఫార్సు చేస్తారు...? :**
- **బిజెపి నాయకులు కంది రాజిరెడ్డి, రాపాక ప్రవీణ్**

**మానకొండూర్(ది క్రైమ్ న్యూస్):**
కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలంకేంద్రంలో కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ పై కాంగ్రెస్ నాయకులు చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా బిజెపి మండల అధ్యక్షులు కంది రాజీ రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు ధర్నా నిర్వహించి ముఖ్యమంత్రి - మిగితా 2లో

## మంత్రి కలిసిన కాళేశ్వరం దేవస్థానం ఈవో



**కాళేశ్వరం జనవరి 29 ( ది క్రైమ్ న్యూస్) :** కాళేశ్వరం దేవస్థానం ఈవో గా భాద్యతలు చేపట్టిన అనంతరం ఐటీ, పరిశ్రమలు,శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబును కలిసిన కాళేశ్వర ముక్తేశ్వర దేవస్థానం ఈవో మహేష్.

## గత పదేళ్లలో బిఆర్ఎస్ చేసిందేమీలేదు



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)జనవరి 29:-** రత్నాపూర్ గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టు గా ఎంపిక చేసి రైతు భరోసా,ఇందిరా ఆత్మీయ భరోసా,ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డ్ లను మంజూరు చేసిన మంత్రివర్యులు శ్రీధర్ బాబు కి, సిఎం రేవంత్ రెడ్డి కి రత్నపూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ శ్రేణులు కృతజ్ఞతలు తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ గత పది సంవత్సరాల కాలంలో బీఆర్ఎస్ పార్టీ చేయలేని అభివృద్ధి పనులను కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిన సంవత్సరం లోపలే చెయ్యడం పట్ల అన్ని వర్గాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ప్రజల్లో వచ్చిన ఆదరణ ఓర్వలేక బీఆర్ఎస్ పార్టీ నాయకులు నిరాధార ఆరోపణలు చేస్తూ పబ్బం గడుపుకోవాలి అని చూస్తే ఇంకా ఉపేక్షించేది లేదని కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కొండు అంజన్న హెచ్చరించారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి లో పాలు పంచుకుంటూ సలహాల సూచనలు ఎవ్వలె కానీ అసత్యపు ప్రచారాలు మానుకోవాలి అని ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో నాయకులు తాజా మాజీ వార్డు సభ్యులు కోడారి సది, ఏస్సీ సెల్ మండల అధ్యక్షులు కండే పోచం, మాజీ సర్పంచ్ కెక్కర్ల శ్రీనివాస్,మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు గొర్రె కొమురయ్య, యూత్ నాయకులు మట్ట రాజ్ కుమార్,మోతుకురి అవినాష్, జక్కుల రాజేష్,బెజ్జల లక్ష్మణ్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొప్పుల రామ్ చందర్, గుడెపు లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## షీ టీంతో మహిళలకు భద్రత

### -షీ టీం ఇన్చార్జి ఎస్ఐ శ్రీనివాస్



**శామీర్‌పేట, జనవరి 29 (ది క్రైమ్ న్యూస్) :** షీ టీంతో మహిళలకు ఎంతో భద్రత కలుగుతుందని షీ టీం ఇన్చార్జి ఎస్ఐ శ్రీనివాస్ అన్నారు. బుధవారం మూడుచింతలపల్లి మండలం లక్ష్మాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో షీ టీం పేట్ బషీరాబాద్ డివిజన్ శామీర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో షీ టీంపై ఎస్సై శ్రీనివాస్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. షీ టీం అంటే ఏమిటి, అది ఎలా పనిచేస్తుంది, మహిళలకు ఏ విధంగా ఉపయోగపడుతుందో అవగాహన కల్పించారు. ఈవ్ టీజింగ్, ర్యాగింగ్, ఫోన్ కాల్స్, సోషల్ మీడియా ద్వారా వేధింపులు, బాల కార్మికుల వేధింపులు, బాల్య వివాహాలు, సైబర్ టీం గురించి వివరించారు. ప్రభుత్వం మహిళలకు పూర్తి భద్రత ఇవ్వాలనే ఉద్దేశంతోనే షీ టీం ఏర్పాటు చేసిందని పేర్కొన్నారు. షీ టీంను ఎలా సంప్రదించాలనే విషయాలను, అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100 కి కాల్ చేయాలని లేదా నేరుగా కార్యాలయంలో సంప్రదించవచ్చని ఆయన అన్నారు. ఫిర్యాదుదారుల వివరాలు కచ్చితంగా రహస్యంగా ఉంటాయని, మహిళల రక్షణ కోసమే ఎల్లవేళలా షీ టీం అందుబాటులో ఉంటుందని, ఎవరైనా వేధింపులకు గురైతే నిశ్శబ్దంగా ఉంటూ బాధపడకూడదని, ఆపదలో ఉన్న స్త్రీలకు సహాయం అందించేందుకే షీ టీం ఉందని భరోసా ఇచ్చారు. సుమారు 150 మంది బాలురకు, 200 మంది మహిళలకు షీ టీంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో టీం ఇన్చార్జ్ తుల్జారాం, కానిస్టేబుళ్లు వెంకటేష్, రాజేష్, అనూష, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శంకర్, ఉపాధ్యాయులు, మహిళలు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం

**మొదటి పేజీ తరువాయి...**

రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు.బిజెపి మండలాధ్యక్షుడు కంది రాజిరెడ్డి, మాజీ మండలాధ్యక్షులు రాపాక ప్రవీణ్ మాట్లాడుతూ.... పదేళ్ల క్రితం అధికారంలో ఉన్న కాంగ్రెస్ గద్దర్ పై ఉన్న కేసులు ఎందుకు ఎత్తివేయలేదని,దేశ ద్రోహం కేసుతో అర్బన్ నక్సలైట్ గా ఎంతోమంది పోలీసుల హత్యలకు కారణమైన గద్దర్ కు పద్మ అవార్డు కోసం రేవంత్ రెడ్డి ఎలా సిఫార్సు చేస్తారని ప్రశ్నించిన బండి సంజయ్ పై కాంగ్రెస్ నాయకులు అనుచిత వ్యాఖ్యలు చేయడం సరైంది కాదని తక్షణమే బండి సంజయ్ కి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మంద కృష్ణ మాదిగ కు పద్మశ్రీ అవార్డు ఇస్తే కాంగ్రెస్కు ఎందుకు కన్లు మండతున్నాయో అర్థం కావడం లేదని, ప్రతీ గ్రామంలో గ్రామసభ ద్వారా ఇందిరమ్మ ఇళ్ల పథకానికి ప్రజల నుండి దరఖాస్తులు తీసుకుని లబ్దిదారుల జాబితాను ప్రకటించి పైలెట్ ప్రాజెక్ట్ ద్వారా మండలానికి ఒక గ్రామాన్నే ఎంచుకుని ఇండ్లు మంజూరు చేసి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. జనవరి26న అర్ధరాత్రి రైతు బరోసా ఇస్తానని చెప్పి మార్చి 31కి వాయిదా వేయడంతో ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుపై ఆగ్రహం వ్యక్తంచేశారు.

పథకాలను ప్రజలకు ఇవ్వకుండా విషయాన్ని దారి మళ్లించేందుకు పద్మ అవార్డు అంశాన్ని తెర ముందుకు తెచ్చారని వెంటనే రైతుల ఖాతాలో రైతుబంధు డబ్బులు జమచేసి, అన్ని గ్రామాల్లోని అర్హులైన లబ్ధిదారులకు ఇండ్లను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు పోచంపల్లి శ్రీనివాస్, మీస రమణయ్య, వాసాల భానుచందర్, బుద్దుల తిరుపతి, మాచర్ల కోటేశ్వర్, నందగిరి బలరాం, సింగిరెడ్డి రమణారెడ్డి, దొంగల శ్రీధర్ ,ఆదిమూలం శ్రీనివాస్, మడ్డి రాకేష్, చొప్పరి అశోక్, కొండ్ర శంకర్, కొమ్ము అనిల్ యాదవ్, తుడిచర్ల మహేందర్,పాకాల దేవేందర్ రెడ్డి, అజయ్ పాల్గొన్నారు.

# చదువుతోపాటు
# క్రీడలను ప్రవేశపెట్టి ప్రోత్సహించాలి

**మొదటి పేజీ తరువాయి....**

గ్రౌండ్స్ లలో వీక్షకులకు సిట్టింగ్ ఏర్పాట్లు చేయాలని సూచించారు. తెలంగాణ స్టేట్ స్పోర్ట్స్ స్కూల్ స్పెషల్ ఆఫీసర్ సుధాకర్ రావు ప్రస్తుతం స్కూల్ లో 4 వతరగతి నుండి 12వ తరగతి వరకు 430 మంది విద్యార్థులు ఉన్నారని, ప్రతి సంవత్సరం 40 మంది విద్యార్థులను అడ్మిషన్ తీసుకోవడం జరుగుతుందని కలెక్టరుకు తెలియజేసారు. ఉదయం 10 గంటల నుండి 3 గంటల వరకు క్లాసులు జరుగుతాయని, ఉదయం సాయంత్రం క్రీడల ప్రాక్టీసు ఉంటుందని తెలిపారు. మెడికల్ రూంలో మెడికల్ ఆఫీసర్, మెడిసిన్, ఫిజియోథెరపి అందుబాటులో ఉంటాయని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లాయువజన క్రీడల అధికారి గోపాల్ రావు, స్కూల్ ప్రిన్సిపల్ ప్రకాష్, మెడికల్ ఆఫీసర్ ప్రేమ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## నత్త నడకన గుంపుల - తనుగుల రహదారి పనులు

**ది క్రైమ్ న్యూస్ ఓదెల జనవరి 29 :-** పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం గుంపుల గ్రామం నుండి, కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం తనుగుల గ్రామాల మధ్యగల రహదారి నిర్మాణ పనులు గత ఆరు నెలల క్రితం అట్టహాసంగా ప్రారంభమైనా .... నేటి వరకు కూడా పూర్తి కాకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కంకర మరియు డస్ట్ మిశ్రమాన్ని రహదారి పైన పోశారు. నీళ్లు చల్లకపోవడంతో భారీ వాహనాలు వెళ్లిన సమయంలో విపరీతమైన దుమ్ము ధూళి లేవడం వల్ల రహదారి కనిపించక, ఎదురుగా వస్తున్న వాహనాలను గమనించక పోవడంవల్ల పలు ప్రమాదాలు సంభవిస్తున్నాయి.



కళ్ళలో దుమ్ము ధూళి పడి ద్విచక్ర వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు, అదుపుతప్పి పడిపోయి గాయాలయి, ఆసుపత్రుల పాలైన సంఘటనలు కూడా ఉన్నాయి. కంకర మరియు దస్టుతో కూడిన ఈ రహదారి నిర్మాణపనుల్లో నాణ్యత సంగతి దేవుడెరుగు .... కనీసం కాంట్రాక్టర్ నీళ్లు చల్లడం లేదని అందువల్లనే దుమ్ము లేచి ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని ఇకనైనా అధికారులు తక్షణమే స్పందించి నిరంతరం రహదారి వెంట నీళ్లు పోసే విధంగా చర్యలు తీసుకోవాలని గుంపుల గ్రామ ప్రజలు మరియు రహదారి ప్రయాణికులు కోరుతున్నారు.

## ట్రస్మా రాష్ట్ర కమిటీ
## నూతన ఉపాధ్యక్షుడిగా గోనె హన్మంతరావు



**శామీర్ పేట, బుధవారం 29 (ది క్రైమ్ న్యూస్) :** తెలంగాణ రాష్ట్రం గుర్తింపు పొందిన పాఠశాల యజమానుల సంఘం (ట్రస్మా) రాష్ట్ర కమిటీ నూతన ఉపాధ్యక్షుడిగా గోనె హన్మంతరావు ఎన్నికయ్యారు. మంగళవారం జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి 25 జిల్లాల ట్రస్మా ప్రతినిధులు హాజరై నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గోనె హనుమంతరెడ్డి మాట్లాడుతూ బడ్జెట్ పాఠశాలలను చిన్న పరిశ్రమలకు గుర్తించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేస్తామన్నారు. ఉపాధ్యక్షుడిగా నియమితులైనందుకు రాష్ట్ర కార్యవర్గ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం కార్యవర్గ సభ్యులు ఆయనను శాలువాలతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.నర్సిరెడ్డి, ప్రధాన కార్యదర్శి కె.అనిల్ కుమార్, కోశాధికారి కె.శ్రీకాంత్ రెడ్డి, అధికార ప్రతినిధి చింతల రామచందర్, కోఆర్డినేటర్ రామ్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ కె.రామేశ్వరరావు, జాయింట్ సెక్రెటరీ సోమశేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆటో ట్రాలీ వాహనల్లో మహిళలకు ప్రమాదాలు పట్ల అవగాహన



**కమలాపూర్ (ది క్రైమ్ న్యూస్ )** హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని గూడూరు బస్సు వద్ద టాటా ప్రయోజనం మహిళలకు కూలీలకు డ్రైవర్లకు రోడ్డు ప్రమాద పట్ల అవగాహన కల్పించిన సీఐ హరికృష్ణ. ఇట్టి కార్యక్రమంలో టాటా ఏసీ లో ప్రవేశిస్తున్న కూలీలు మరియు పోలీస్ సిబ్బంది తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు...

# ఆరు గ్యారంటీల పేరుతో ఆగం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

**కరీంనగర్ టౌన్, జనవరి29(ది క్రైమ్ న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నుండి రాష్ట్రంలో 6 గ్యారంటీల అమలు పేరుతో సామాన్య జనాన్ని ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ తిప్పుకుంటూ ఆగం చేస్తుందని, రాష్ట్రంలోని అన్ని గ్రామాలలో అర్హులైన అందరికీ ఆరు గ్యారంటీలు అమలు చేయకుండా కేవలం మండలానికి ఒక్క గ్రామంలోనే అమలు చేయడానికి నిరసిస్తూ భారతీయ జనతా పార్టీ శంకరపట్నం మండల అధ్యక్షుడు ఏనుగుల అనిల్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ధర్నా చేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నుండి 6 గ్యారంటీల అమలు పేరుతో ప్రజలను ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తినిపించుకుంటూ ఆగం చేస్తుందని, వారు హామీ ఇచ్చిన ఏ ఒక్క గ్యారెంటీని సక్రమంగా అమలు చేయలేదని తద్వారా ప్రజలు అయోమయంతో పాటు ఆగమవుతున్నారని వెంటనే అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రతి గ్రామంలో ఆరు గ్యారెంటీలకు సంబంధించిన పథకాలను అందించాలని లేనిపక్షంలో అన్ని గ్రామాల రైతులతో పాటు లబ్ధిదారులతో ఉద్యమించడానికి సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. కాంగ్రెస్ నాయకులు అర్థం పర్థం లేకుండా చెప్పే వాటికి చేసే వాటికి పొంతన లేకుండా ప్రజలను మభ్యపెడుతున్నారని ఇటీవల ప్రకటించిన నాలుగు పథకాలకు సంబంధించి కాంగ్రెస్ రాబోయే ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు ఆడుతున్న రాజకీయ క్రీడ మాత్రమేనని గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన



రైతుబంధు కార్యక్రమాన్ని ప్రజాభిప్రాయ సేకరణ పేరుతో రైతులకు రెండు పంటల పెట్టుబడి బాకీ పడిందని, ప్రస్తుతం మండలానికి ఒక గ్రామం అంటూ రాష్ట్రంలో 612 గ్రామాలకు మాత్రమే రైతు భరోసా నిధులు విడుదల చేయడం మిగతా 12157 గ్రామాలకు ఎగనామం పెట్టడం లో ఆధ్వర్యంలో ఏమిటని, ఇక ఇందిర ఇండ్ల విషయానికి వస్తే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో పథకాన్ని కొనసాగిస్తామని చెబుతున్న కాంగ్రెస్ పెద్దలు కేవలం వారి కాంగ్రెస్ నాయకులతో ఇందిరమ్మ కమిటీలు వేసి కాంగ్రెస్ కార్యకర్తలకు వారికి అనుకూలంగా ఉన్న వారికి మాత్రమే పథకాలను అందించే ప్రయత్నం చేస్తుందని, దీనిని బిజెపి తీవ్రంగా వ్యతిరేకిస్తుందని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దండు కొమురయ్య మాట్లాడుతూ సంక్షేమ పథకాలు రాష్ట్రమంతటా అమలు చేకపోవడంతో తన వైఫల్యాలపై ప్రజలు ఏడ తిరగబడతారో అని పద్మశ్రీ అవార్డుల విషయం తెరపైకి తెచ్చి రెచ్చగొడుతున్నారని, ఇటీవల మందకృష్ణ మాదిగ గారికి పద్మశ్రీ అవార్డు ఇవ్వడాన్ని జీర్ణించుకోలేని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాలవర్గం మెప్పు పొందేందుకు మాత్రమే గద్దర్ పేరును ప్రస్తావిస్తూ రాజకీయం చేస్తున్నారని, మాల మాదిగల మధ్య వైశమ్యాలను పెంచేందుకు కాంగ్రెస్ నాయకులు కుటిల రాజకీయాలు చేస్తున్నారని వారి పేర్కొన్నారు. ఇప్పటికైనా రాష్ట్రమంతటా అన్ని గ్రామాలలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా పథకాలు అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శిలు దాసరపు నరేందర్ కొయ్యడ అశోక్ యాదవ్ జిల్లా కార్యవర్గ సభ్యులు జంగ జైపాల్, నాయకులు దొంగల రాములు, కోయడ కుమార్ యాదవ్, రాసమల్ల శ్రీనివాస్, బిజిలి సారయ్య, కొండల్ రెడ్డి, చుక్కల శ్రీకాంత్, నిమ్మశెట్టి సంపత్, గూళ్ళ రాజు, పోతునూరి రాజు, బొజ్జ సాయి ప్రకాష్, దాసరి సంపత్, మహిపాల్, సందీప్, సాయిలతో పాటు వివిధ గ్రామాల బిజెపి నాయకులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# రామగుండంలో నిర్బంధ పాలన..ప్రశ్నిస్తే అరెస్టులు

- ప్రజలు లేని ప్రజ అభిప్రాయ సేకరణ
- అధికార పార్టి వారే మాట్లాడాలా
- ఎన్టీపీసీకి భూములు త్యాగం చేసినోల్లకు జీవితాలు చీకటిమయం
- మళ్లి పర్యావరణ ప్రజ అభిప్రాయ సేకరణ చేయాలి
- రామగుండం మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్



**గోదావరిఖని (ది క్రైమ్ న్యూస్) :** రామగుండం లో నిర్బంధ పాలన సాగుతోంది. ప్రశ్నిస్తే అర్ధరాత్రి దొంగలు నక్సలైటు ల నిర్బంధాలు అరెస్టు ఎంటని ఈ ప్రభుత్వం ప్రశ్నించే గొంతులను నొక్కుతుందని రామగుండం మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్ అన్నారు. బుధవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో ఎర్పాటు చేసిన విలేఖరుల సమావేశం ఆయన మాట్లాడారు.ఎన్టీపీసీ 2400 మెగావాట్ల ప్రాజెక్టు పర్యావరణ ప్రజ అభిప్రాయ సేకరణ పోలీస్ పహారా లో ప్రజలు లేకుండా జరిగిందన్నారు. పర్యావరణ ప్రజా అభిప్రాయ సేకరణ వేళ్తున్న తనను పోలీసులు అక్రమంగా అరెస్టు చేశారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం లో ప్రశించే అవకాశం లేకుండా పోయిందన్నారు.ప్రజాభిప్రాయ సేకరణ అంటే కేవలం అధికారంలో ఉన్నవారే మాట్లాడటమా ప్రతి పక్షపార్టిలు మాట్లాడకుండా అరెస్టు చేయడమా అని ప్రశ్నించారు. పోలీస్ నిర్బంధంలో ప్రజాభిప్రాయ సేకరణ కొనసాగించడం ఇది దుర్మార్గమైన చర్య అని ఆయన అన్నారు. ఇబ్బందాలు కొనసాగించి ప్రజాభిప్రాయ సేకరణ ఎలా చేస్తారని ఆయన ప్రశ్నించారు. ఈ ప్రజాభిప్రాయ సేకరణను రద్దుచేసి మళ్లీ ప్రజల సమక్షంలో ప్రజాభిప్రాయ సేకరణను నిర్వహించాలన్నారు. ఎన్టీపీసీ ప్లాంట్ ఏర్పాటు విషయంలో గతంలో ఎంతోమంది స్థానిక గ్రామస్తులు తమ భూములను కోల్పోయి ప్లాంట్ ఏర్పాటుకు కృషి చేశారని వారికి ఇప్పటి వరకు విద్య ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో ఎన్టీపీసీ యాజమాన్యం విఫలమైందని విమర్శించారు. కనీసం మౌళిక వసతులను కూడా కల్పించడంలో నిర్లక్ష్యం వహించిందన్నారు.ఎన్టిపిసి పవర్ ప్రాజెక్టు కింద భూములను కోల్పోయి త్యాగం చేసిన భూ నిర్వాసితులను ఎన్టిపిసి యాజమాన్యం నిర్లక్ష్యం చేస్తుందని ఆరోపించారు వారికి కనీస అవసరాలు కూడా కల్పించలేదన్నారు,పవర్ ప్రాజెక్టు కింద భూములు త్యాగం చేసి సర్వస్వం కోల్పోయిన భూ నిర్వాసితులకు ఎన్టీపిసి యజమాన్యం బెదిరింపులకు గురిచేస్తుందన్నారు తక్షణమే భూనిర్వాస్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ విలేఖరుల సమావేశం లో మాజీ కార్పోరేటర్లు కుమ్మరి శ్రీనివాస్ రమణ రెడ్డి గాధం విజయ బాదె అంజలి నాయకులు జె.వి రాజు అచ్చే వేణు చల్లా రవీందర్ రెడ్డి రాకం దామ్మెదర్ నారాయణదాసు మారుతి కొలిపాక శరణ్య శ్రీవాణి ముద్దసాని సంధ్యా రెడ్డి సట్టు శ్రీనివాస్ ఇరుగురాళ్ల శ్రావన్ పాల్గొన్నారు.

# మందకృష్ణ 40 ఏళ్ల ప్రజా జీవితానికి నిదర్శనం పద్మశ్రీ

**కరీంనగర్ టౌన్, జనవరి28(ది క్రైమ్ న్యూస్):** మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు సామాజిక చైతన్య ఉద్యమ నేత మందకృష్ణ మాదిగ 40 సంవత్సరాల నిస్వార్ధ ప్రజా జీవితానికి దక్కిన గౌరవం పద్మశ్రీ అవార్డు అని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ నాయ కత్వంలో ఈరోజు కరీంనగర్ జిల్లాలోని కోర్టు చౌరస్తాలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్



విగ్రహం వద్ద మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు ఎల్కపల్లి కుమార్ మాదిగ ముఖ్య అతిథులుగా వచ్చారు ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గజ్జేల లక్ష్మణ్ మాదిగ మాట్లాడుతూ ఊహ తెలియని వయసు నుండి ఎన్నో అవమానా లు అణిచి వేతలు ఎదుర్కొని ప్రజా సమస్యలపై పోరాడడానికి సిద్ధపడ్డారని అన్నారు. జిల్లా మహి ళా అధ్యక్షురాలు దమ్మ గళ్ళ లత మహిళా ఉపాధ్య క్షురాలు గుంటుకు జ్యోత్స్న దండు వరలక్ష్మి మాన కొండూరు మండల అధ్యక్షురాలు అనూష పాల్గొన్నారు.

# బండి సంజయ్‌కుమార్ పై అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా ముఖ్యమంత్రి దిష్టిబొమ్మ దహనం



**కరీంనగర్ టౌన్, జనవరి29(ది క్రైమ్ న్యూస్):** కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ పై కాంగ్రెస్ నాయకులు చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా మానకొండూరు మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షులు కంది రాజీ రెడ్డి ఆధ్వర్యంలో వరంగల్-కరీంనగర్ ప్రధాన రహదారిపై ధర్నా నిర్వహించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం నిర్వహించారు. బిజెపి మాజీ మండల అధ్యక్షులు రాపాక ప్రవీణ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇండ్లు ఇవ్వకుండా, రైతు భరోసా ఇవ్వకుండా ఈ విషయాన్ని డైవర్ట్ చేయడానికి పద్మ అవార్డు అంశాన్ని తెర ముందుకు తెచ్చింది అన్నారు. దేశ ద్రోహం కేసు అర్బన్ నక్సలైట్ గా ఎంతోమంది పోలీసుల హత్యలకు కారణమైన గద్దర్ కు పద్మ అవార్డు కోసం రేవంత్ రెడ్డి ఎలా సిఫార్సు చేస్తారు అని విమర్శించారు. మాదిగ బిడ్డ మందకృష్ణ మాదిగ కి పద్మశ్రీ అవార్డు ఇస్తే కాంగ్రెస్ కు ఎందుకు కండ్లమంట అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు గద్దర్ పై ఉన్న కేసులు ఎందుకు ఎత్తివేయలేదో తెలియజేయాలని అన్నారు. బండి సంజయ్ కుమార్ పై కాంగ్రెస్ నాయకులు అనుచిత వ్యాఖ్యలు చేయడం సరైనది కాదని వెంటనే వారికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు పోచంపల్లి శ్రీనివాస్, మీస రమణయ్య, వాసాల భానుచందర్, బుద్దుల తిరుపతి, మాచర్ల కోటేశ్వర్, నందగిరి బలరాం, సింగిరెడ్డి రమణారెడ్డి, దొంగల శ్రీధర్ ,ఆదిమూలం శ్రీనివాస్, మడ్డి రాకేష్, చొప్పరి అశోక్, కొండ్ర శంకర్, కొమ్ము అనిల్ యాదవ్, తుడిచర్ల మహేందర్,పాకాల దేవేందర్ రెడ్డి, అజయ్ పాల్గొన్నారు.

# తొలి కేసీఆర్ సంక్షేమ పథకాలను ప్రతి గడపకు అందేలా కార్పోరేటర్ల కృషి

## -రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్



**గోదావరిఖని (ది క్రైమ్ న్యూస్) :** తొలి కేసీఆర్ సంక్షేమ పథకాలను ప్రతి గడపకు అందేలా కార్పోరేటర్ల కృషి చేశారని రామగుండం మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్ అన్నారు. బుధవారం మాజీ ఎమ్మెల్యే చందర్ నివాసంలో బి.ఆర్.ఎస్ తాజా మాజీ కార్పోరేటర్లకు అభినందన సత్కారాన్ని మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ చేపట్టారు. శాలువాలు మెమెంటోలతో సత్కారించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామగుండం కార్పోరేషన్ లో 5 సంవత్సరాల పాటు డివిజన్లో ప్రజలకు మౌళిక సదుపాయాలు అందించడంలో ప్రజాప్రతినిధులు ఎంతగానో పనిచేశారన్నారు. తొలి సిఎం కేసీఆర్ బంగారు తెలంగాణ భాగస్వామ్యం కావడం, మాజీ మంత్రి కేటీఆర్ పట్టణ ప్రగతిలో డివిజన్ అభివృద్ధి చేపట్టడం జరిగుందన్నారు. ప్రతి ఇంటికి నల్ల కనెక్షన్ రోడ్ల నిర్మాణం అండర్ గ్రౌండ్ డ్రైనేజీల నిర్మాణాలు చేపట్టి ప్రజల మన్ననలు పొందరన్నారు. రాబోవు కాలంలో మరింత ఉజ్వలమైన భవిష్యత్తు ఎన్నికల్లో ప్రజలు తిరిగి అవకాశం కల్పించాలన్నారు. పెంట రాజేష్ పాముకుంట్ల భాస్కర్ కుమ్మరి శ్రీనివాస్ బోడ్డు రజిత రవీందర్ జంజర్ల మౌనిక జె.వి.రాజు రాకం లత దామ్మెదర్ రమణ రెడ్డి కల్వచర్ల కృష్ణ వేణి భూమయ్య కన్నూరి సతీశ్ కుమార్ ముదాం శ్రీనివాస్ బాదె అంజలి గాదం విజయ నందు కో ఆప్షన్ సభ్యులు రఫీక్ వంగ శ్రీనివాస్ గౌడ్ తస్లీమభాను జహిద్ పాషా మాజీ ఎంపిటి లు కొలిపాక శరణ్య మధుకర్ రెడ్డి శ్రీవాణీ కిరణ్ హతీక్ నాయకులు నారాయణదాసు మారుతి చల్లా రవీందర్ రెడ్డి పాల్గొన్నారు.

# ఆనాటి వాటాదారులు ఈనాడు ఒక్క పార్టీ అయ్యారు

**సుడా చైర్మన్, సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**



**కరీంనగర్ టౌన్, జనవరి29(ది క్రైమ్ న్యూస్):** బీజేపీ,బీఆర్ఎస్ పార్టీల అవినీతి అక్రమాలు వాళ్ళే స్వయంగా బట్టబయలు చేశారని ఆనాటి వాటాదారులు బండి సంజయ్ కుమార్,మాజీ మేయర్ సునీల్ రావు ఒక్కటై ఒక్క పార్టీ అయ్యారని సుడా చైర్మన్ నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.పదేళ్ళ బీఆరెస్ బిజెపితో అంటగాగి రెండు పార్టీలు కలిసి దోపిడీకి పాల్పడ్డాయని తాము ఆనాడు చేసిన చేసిన ఆందోళనలు,విమర్శలు నేడు వాస్తవాలని వాళ్ళే ఒప్పుకుంటున్నారు నరేందర్ రెడ్డి అన్నారు.స్మార్ట్ సిటీ పనుల్లో భారీ అవినీతి అక్రమాలు జరిగాయని గతంలో సిటీ కాంగ్రెస్ ఆధ్వర్యంలో అనేకసార్లు కార్యక్రమాలు చేపట్టాం ఇందుకు మీడియానే సాక్ష్యం అని స్మార్ట్ సిటీ పనుల నాణ్యత పై అశాస్త్రీయ పనులపై చేసిన కార్యక్రమాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా చూపించారు.మాజీ మేయర్ సునీల్ రావుతో కలిసి దోపిడీకి పాల్పడ్డ ఆనాటి ఎంపీ,ప్రస్తుత కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ నేడు ఒకే పార్టీగా కలవడం ఇది ముందే ఊహించిందే అని ఎప్పటినుండో వల్ల చీకటి ఒప్పందం లో భాగమే ఇది అని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.ఐలాండ్, పార్కుల అభివృద్ధి పనుల్లో భారీ దోపిడి,క్షేత్రస్థాయిలో శాస్త్రీయంగా స్మార్ట్ సిటీ అవినీతి అక్రమాలను ఎండగట్టిన సిటీ కాంగ్రెస్ ఎప్పుడో వీరి చీకటి ఒప్పందాలను బయట పెట్టిందని నరేందర్ రెడ్డి అన్నారు.డంపింగ్ యార్డ్ కు రూ. 16 కోట్ల కేటాయిం చుతే 16 గంటలు కూడా పని చేయలేదని ఆనాడు వాస్తవాలు మాట్లాడితే, బీఆర్ఎస్ కార్పోరేటర్లు సునీల్ రావుకు మద్దతుగా, తనపై విమర్శలు చేసింది వాస్తవం కాదా, ఏది ఏమైనా నేడు స్మార్ట్ సిటీ పనుల్లో అవినీతి అక్రమాలు జరిగినట్లు ఒప్పుకున్న బీఆర్ఎస్ మాజీ కార్పొరేటర్లు స్మార్ట్ పనుల అక్రమాలపై ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఒప్పుకోవడం చూస్తే అవినీతి అక్రమాల్లో బిజెపి బీఆర్ఎస్ ఒక్కటే అని స్పష్టమౌతుందని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. నీతి నిజాయితీ తో పని చేసే పార్టీ కాంగ్రెస్ పార్టీ ఒక్కటే అని స్పష్టమౌతుందనీ రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పూర్తి మెజారిటీ తో గెలువబోతుందని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు ఈ సమావేశం గుండటి శ్రీనివాస్ రెడ్డి, మామిడి సత్యనారాయణ రెడ్డి, వాడ వెంకట్ రెడ్డి, శ్రవణ్ నాయక్,తమ్మడి ఎజ్రా,జీడీ రమేష్,కుర్ర పోచయ్య,దన్న సింగ్,అస్తపురం రమేష్,మహేష్, మెతుకు కాంతయ్య,మేరాజ్,షైనెపా, భారీ, బషీర్, ఖలీల్,జమీల్,అశ్రఫ్, ఇమ్రాన్,షబానా,కవిత, మహాలక్ష్మి,పద్మ తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు నిర్బంధాలా సేకరణనా లేక ప్రజాభిప్రాయ సేకరణనా

**-నియంతృత్వ పోకడలు మానుకోక పోతే ప్రజా వ్యతిరేకత తప్పదు**
**-స్థానికులకే ఉద్యోగ అవకాశాలు కల్పించాలి**
**-అక్రమ నిర్బంధాలు కొనసాగించడమే ప్రజాభిప్రాయ సేకరణనా**
**-రామగుండం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ కందుల సంధ్యారాణి**



**గోదావరిఖని (ది క్రైమ్ న్యూస్) :** ఎన్టీపీసీ అధికారులు తూతూ మంత్రంగా ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టి పోలీస్ నిర్బంధాలను కొనసాగించారని ఎన్టీపీసీ అధికారుల తీరుపై ప్రధాని, రాష్ట్రపతికి ఫిర్యాదు చేస్తామని బిజెపీ రామగుండం నియోజకవర్గ ఇంచార్జీ కందుల సంధ్యారాణి అన్నారు. ఈ మేరకు సంధ్యారాణి మాట్లాడుతూ ఎన్టీపీసీలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన తెలంగాణ సూపర్ థర్మల్ పవర్ ప్రాజెక్టు పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం తూతూ మంత్రంగా చేపట్టారని విమర్శించారు. పోలీసు నిర్బంధంలో అధికారులు చేతులు దులుపుకున్నరని అన్నారు. ప్రజాభిప్రాయ సేకరణలో బీజేపీ మహిళా నేత అయిన నాకు మైక్ ఇవ్వకుండా అవమానించారని తెలిపారు.కార్యక్రమం చివరి సమయంలో ఎవరు లేని సందర్భంలో నియోజకవర్గ స్థాయి మహిళా నేతను పిలవడం ఎంత వరకు సబబు అని ప్రశ్నించారు. సమస్యలు, డిమాండ్లు తెలియజేసే హక్కు కల్పించని అధికారులు స్థానికులకు న్యాయం చేస్తామంటే ఎలా నమ్మాలి అని ప్రశ్నించారు. తాత్కాలికంగా అడ్డుకున్న ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం ఆగదని స్పష్టం చేశారు.స్థానికులకే కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగాలు ఇవ్వాలి అని డిమాండ్ చేశారు.అత్యధిక సిఎస్ఆర్ నిధులు కేటాయించి అభివృద్ధి పనులు చేయాలని అన్నారు. విద్య, వైద్యం నిరంతరం కొనసాగాలని అన్నారు. ఎన్విరాన్మెంటల్ పబ్లిక్ హియరింగ్ రిపోర్ట్ ప్రభుత్వం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.గతంలో ఏర్పాటు చేసిన ప్లాంట్ విషయంలో ఎన్టీపీసీ యాజమాన్యం రైతులకు ఇచ్చిన మాట తప్పిందని విమర్శించారు. యాజమాన్య మానసరిస్తున్న నియంతృత్వ పోకడల వల్ల వందలాది మంది రైతులు నష్టపోయే పరిస్థితిలు నెలకొన్నాయని ఎన్టీపీసీ యాజమాన్యం వైఖరి మార్చుకోవాలని హితవు పలికారు. ప్రజాభిప్రాయ సేకరణ పేరుతో రైతులను గ్రామస్తులను స్థానికులను అనుమతించకుండా నిర్బంధాలను కొనసాగిస్తూ మొండి వైఖరి కొనసాగించడంపై సంధ్యారాణి మండిపడ్డారు. మళ్లీ భూసేకరణ పేరుతో ధగా చేసేందుకు ఎన్టీపీసీ యాజమాన్యం మరో ఎత్తుగడ వేసిందన్నారు. యాజమాన్యం అనుసరిస్తున్న విధానాలను రామగుండం పారిశ్రామిక ప్రాంత ప్రజలంతా ముక్తకంఠంతో వ్యతిరేకిస్తున్నారని అన్నారు. ప్రజా వ్యతిరేకత ఉన్న ఎన్టీపీసీ యాజమాన్యం ప్రజా సేకరణ ఏ విధంగా చేపడుతుందని ప్రశ్నించారు. ఇప్పటికైనా తమ తీరును మార్చుకొని ప్రజా ఆకాంక్షల కనుగుణంగా ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టి ప్రజల హామీలను నెరవేర్చాలని సంధ్యారాణి డిమాండ్ చేసారు. మరోవైపు ఏమైనా సమస్యలు ఉంటే తెలియజేయాలని జిల్లా కలెక్టర్ స్థానిక రైతులకు ప్రజలకు తెలపడంతో తమ సమస్యలను విన్నవించడానికి వినతిపత్రాలతో కలెక్టర్ వద్దకు వెళుతున్న సమయంలో పోలీసులు ఆపివేసి తమ వద్ద ఉన్న వినతి పత్రాలను లాక్కొని ఇష్టానుసా రంగా వ్యవహరించడం సరైన పద్ధతి కాదన్నారు. ఇప్పటికైనా ఎన్టిపిసి యాజమాన్యం భూ నిర్వాసితులకు ఇచ్చిన అగ్రిమెంట్ ప్రకారం విద్య ఉద్యోగ అవకాశాలను కల్పించాలన్నారు.

# మాదిగ అభివృద్ధికి అనేక పోరాటాలు : మందకృష్ణ

**- పద్మశ్రీ అవార్డు గ్రహీతకు క్షీరాభిషేకం**



**ధర్మారం: జనవరి 28 (ది క్రైమ్ న్యూస్):** మాదిగ అభివృద్ధికి అనేక పోరాటాలు చేసిన మందకృష్ణ మాదిగ ధర్మారం మండలంలోని నర్సింగాపూర్ గ్రామంలో సోమవారం రాత్రి మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి గ్రామ శాఖ నాయకులు కాంపల్లి అంజయ్య, మాణిక్యాల అంజయ్య ల ఆధ్వర్యంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ చిత్రపటానికి క్షీరాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా గ్రామంలో డప్పులతో భారీ ఊరేగింపు చేసి గ్రామ కూడలిలో మందకృష్ణ చిత్రపటానికి క్షిరాభిషేకం చేశారు, అనంతరం నాయకులు మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా మాదిగ జాతి అభివృద్ధి కై ఏ బి సి డి ల వర్గీకరణ కొరకు అనేక పోరాటాలు చేసిన మందకృష్ణ మాదిగ కు కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డు ప్రకటించడం హర్షనీయమన్నారు. ఫిబ్రవరి 7న హైదరాబాదులో జరిగే లక్ష డప్పులు, వేయి గొంతుల కార్యక్రమానికి భారీగా తరలి వెళ్లటం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంపెల్లి హనుమయ్య, కాంపెల్లి అంజయ్య, ఏదుల్ల మల్లయ్య, కాంపెల్లి తిరుపతి, మాణిక్యాల అంజయ్య, కొత్తూరి నవీన్, ఎదుల్ల మల్లయ్య,మల్యాల నరేష్,కుంటాల లచ్చయ్య,తో పాటు యువకులు పాల్గొన్నారు.

## 31న ద్విచక్ర వాహనాల వేలం నిర్వహణ

**- ఎక్సైజ్ శాఖ ఇన్స్పెక్టర్ ఎన్.నరేందర్**

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్) :** ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్, పెద్దపెల్లి పరిధిలో వివిధ కేసులలో పట్టుబడిన ద్విచక్ర వాహనాలను జనవరి 31న ఉదయం 11 గంటలకు వేలం నిర్వహించనున్నట్లు ఎక్సైజ్ శాఖ ఇన్స్ పెక్టర్ ఎన్.నరేందర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రొహిబిషన్ చట్టం ప్రకారం సీజ్ చేసిన తొమ్మిది ద్విచక్ర వాహనాలను జనవరి 31న వేలం వేస్తున్నామని, ఈ వేలంలో పాల్గొనాలనుకునే ఆసక్తి గల వారు జనవరి 31న ఉదయం 9 నుంచి 10 గంటల వరకు ధరావత్ డబ్బున్న చెల్లించి రసీదు తీసుకోవాలని, ఉదయం 11 గంటలకు బహిరంగ వేలం కార్యక్రమం ఉంటుందని, వాహనాల గురించి ఏదైనా సందేహం ఉంటే పెద్దపల్లి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ నందు సంప్రదించవచ్చని ఎన్.నరేందర్ ప్రకటనలో పేర్కొన్నారు.

## రవాణా శాఖ కార్యాలయంలో కంటి పరీక్ష శిబిరం నిర్వహణ

**- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్నకుమారి**



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్) :** జిల్లాలోని రవాణా శాఖ కార్యాలయంలో కంటి పరీక్ష వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించడం జరిగిందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి తెలిపారు.బుధవారం జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలలో భాగంగా జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి ఆదేశాల మేరకు వైద్య అధికారులు జిల్లా రవాణా శాఖ అధికారి కార్యాలయంలో కంటి పరీక్ష శిబిరం నిర్వహించారు. రవాణా శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కమిటీ పరీక్ష శిబిరంలో వైద్య సిబ్బంది పాల్గొని వైద్య సేవలు అందించారు. ఈ శిబిరంలో 60 మందికి సాధారణ వైద్య పరీక్షలు, 51 మందికి కంటి పరీక్షలు నిర్వహించి 39 మంది దృష్టి దోషాలను గుర్తించి కంటి అద్దాలకు సిఫార్సు చేశారు, రిఫెరీయం కు మరో ఇద్దరిని సిఫార్సు చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రామకృష్ణ, ఆప్తాల్మిక్ అధికారులు అజయ్ కుమార్, సమ్మయ్య, నర్సింగ్ అధికారి షర్మిల పాల్గొన్నారు.

## స్త్రీ నిధి బకాయిలను పూర్తిగా చెల్లించాలి

**- అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) అరుణ శ్రీ**



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్) :** స్త్రీ నిధి బకాయిలను పూర్తిగా చెల్లించి రుణాలను పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) అరుణ శ్రీ అన్నారు.బుధవారం అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) అరుణ శ్రీ ఆధ్వర్యంలో మెప్మాలోని స్త్రీ నిధి లో అత్యల్ప ప్రగతి కలిగిన రిసోర్స్ పర్సన్ ను సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) అరుణ శ్రీ మాట్లాడుతూ మహిళా సమాఖ్యలలో దీర్ఘకాలంగా బకాయిలు ఉన్న కమ్యూనిటీ ఆర్గనైజర్స్, రిసోర్స్ పర్సన్ లను సమీక్ష చేసి బకాయిలు పూర్తిగా కట్టించాలని అన్నారు. సమీక్షకు హాజరు కాని రిసోర్స్ పర్సన్స్ పై చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. రికవరీలలో అవకతవకలు జరిగితే క్రిమినల్ కేసులు పెట్టాలని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి ఒక్క సమాఖ్య, రిసోర్స్ పర్సన్ వారి బకాయిలను పూర్తిగా చెల్లించి స్త్రీ నిధి రుణాలు వినియోగించుకునేలా రుణ ప్రణాళికను తయారు చేసుకోవాలని అన్నారు. మహిళా శక్తిలో భాగంగా లోన్ బీమా ప్రమాద బీమాలలో నమోదైన క్లెయిమ్ లను తక్షణమే పూర్తి చేయాలని సూచించారు.మహిళా శక్తిలో భాగంగా కొత్త యూనిట్ లను నెలకొల్పాలని అన్నారు. సంఘాలలో లేని సభ్యులను సంఘాలలో చేర్చి కొత్త సంఘాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎ.ఓ.పి సంపత్, డి.ఎం.సీ డి సతీష్ బాబు, శ్రీనిధి రీజనల్ మేనేజర్లు, రిసోర్స్ పర్సన్స్ , తదితరులు పాల్గొన్నారు.

# హాస్టల్ వార్డెన్‌ను వెంటనే సస్పెండ్ చేయాలి

**- జిల్లా అడిషనల్ కలెక్టర్‌కు వినతి**
**- లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్ నాయక్**



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 29(ది క్రైమ్ న్యూస్):-**
గిరిజన సంక్షేమ శాఖ బాలుర వసతి గృహం హాస్టల్ వార్డెన్ ను వెంటనే సస్పెండ్ చేయాలి అని బుధవారం మహబూబాబాద్ జిల్లా అడిషనల్ కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పొ ను కలిసి వినతి పత్రం అందించిన ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్ నాయక్ .అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం గిరిజన సంక్షేమ శాఖ గురుకులాలు మరియు ఆశ్రమ పాఠశాలలో చదివే విద్యార్థిని విద్యార్థులకు ఎంతో శ్రద్ధతోటి ప్రతిష్టాత్మకంగా తీసుకుని విద్యార్థినీ విద్యార్థులు ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశంతో మెస్ చార్జీలు పెంచితే హాస్టల్లో ఉండే కొంతమంది వార్డెన్ లు పందికొక్కుల్లాగా పేద పిల్లల నోర్లు కొట్టి, వారి కడుపు కొట్టి తమ కడుపులను నింపుకుంటు ప్రభుత్వాన్ని చెడ్డ పేరు తీసుకువస్తున్నారు అని అన్నారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని గిరిజన సంక్షేమ శాఖ బాలుర వసతి గృహం (ఎం పి హెచ్) రైల్వే ట్రాక్ పక్కన హాస్టల్ వార్డెన్ గా విధులు నిర్వర్తిస్తున్న తిరుమల రావు సమాజాన్ని తప్పుదోవ పట్టిస్తూ ఉదయం 10 గంటలు అయినా కూడా హాస్టల్లో కనపడకుండా సమయపాలన పాటించకుండా ఎక్కడో ఉండి కేవలం ఏఎన్ఎం వాణి తో మాత్రమే విద్యార్థులకు చాలీచాలని సరుకులు అందిస్తున్నాడు. వార్డెన్ మాత్రం విద్యార్థులకు అందుబాటులో లేకుండా తన సొంత కార్యకలాపాలు చేసుకుంటూ ఆన్ డ్యూటీ లో ఉన్నట్లు జిల్లా అధికారులను నమ్మిస్తున్నాడు. దాదాపు 80 మంది ఉండే విద్యార్థులకు కేవలం ఒక్క గ్లాస్ మాత్రమే రాగి మాల్టు పోసి అదేవిధంగా అర లీటర్ పాలుతో నీళ్ల లాంటి రాగి మాల్ట్ ను విద్యార్థులకు పెడుతున్నారు. అదేవిధంగా మెనూ ప్రకారం కాకుండా తమకు ఇష్టం వచ్చినట్లుగా చాలి చాలని టిఫిన్ మరియు భోజనం పెడుతున్నారు. సాయంత్రం సమయంలో స్నాక్స్ ముచ్చట దేవుడెరుగు. ఇప్పటివరకు ఆ హాస్టల్లో ఉండే విద్యార్థులకు స్నాక్స్ అంటే తెలియని విధంగా హాస్టల్ వార్డెన్ తన ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాడు. మాల్టులో పోసే చక్కెరలో ఎర్రని చీమలతో కూడిన చక్కెరను పోసి విద్యార్థులకు అందిస్తున్నారు. హాస్టల్ వార్డెన్ సమయపాలన పాటించకుండా విద్యార్థులకు అందుబాటులో ఉండకుండా కేవలం ఏఎన్ఎం తో మాత్రమే తన వార్డెన్ డ్యూటీని నిర్వర్తిస్తున్నాడు. తను మాత్రం తన సొంత కార్యకలాపాలు చేస్తూ ఆన్ డ్యూటీ లో ఉన్నట్టు జిల్లా అధికారులను నమ్మిస్తున్నాడు. ఈ విధంగా అనేక అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నాడు. గతంలో కూడా ఈ వార్డెన్ పై అనేక ఆరోపణలు ఉండటంతో గతంలో పాల్వంచ హాస్టల్ లో దసరా సెలవుల తర్వాత కూడా హాస్టల్ తెరవకపోవడంతో సస్పెండ్ చేశారు అన్నారు. అదేవిధంగా ఖమ్మం జిల్లాలో కూడా ఈ వార్డెన్ ను సస్పెండ్ చేశారు అయినా కూడా తన డబ్బు బలంతో పైరవీ తోటి కమిషనర్ తనకు దగ్గర అంటూ రీవోక్ చేపించుకుని మహబూబాబాద్ జిల్లాకు డిప్యూటేషన్ పైన రావడం జరిగింది. ఇటువంటి వార్డెన్ యొక్క డిప్యూటేషన్ రద్దుచేసి వెంటనే సస్పెండ్ చేయాలని కోరారు. వెంటనే జిల్లా అడిషనల్ కలెక్టర్ స్పందించి సదరు వార్డెన్ పై శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షుడు ధారావత్ హాతీరాం నాయక్ జిల్లా కార్యదర్శి బాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు

# కోరుట్లలో రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి

**- రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఇరుగురాళ్ల భూమేశ్వర్**



**పెగడపల్లీ జనవరి 29 (ది క్రైమ్ న్యూస్ ):** జనవరి 30 న కోరుట్లలో జరిగే తెలంగాణ రాష్ట్ర బీడీ వర్కర్స్ ఫెడరేషన్ 2వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఏ ఐ టి యు సి జిల్లా ఉపాధ్యక్షుడు ఇరుగురాల భూమేశ్వర్ ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు.. పెగడపల్లి మండల కేంద్రంలో బీడీ వర్కర్స్ ఫెడరేషన్ వాల్ పోస్టర్ విడుదల చేసి అనంతరం ఇరుగురాల భూమేశ్వర్ మాట్లాడుతూ బీడీ పరిశ్రమల్లో పనిచేసే కార్మికుల హక్కుల సంక్షేమ పథకాలు అమలు కొరకు బీడీ కార్మికులు కార్మిక క్షేత్రమైనటువంటి కోరుట్లలో జనవరి 30, 31 న జరిగేటటువంటి రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలని కోరారు.. కోరుట్ల పట్టణంలో జరిగేటటువంటి రాష్ట్ర 2వ మహాసభలు కార్మికుల సమస్యలు చర్చించుకోవడానికి దోహదపడతాయి అని అన్నారు. కార్మికుల ఆరోగ్యపరంగా ఉచిత చికిత్స, మెడిసిన్ వైద్యం కోసం బీడీ సంక్షేమ దావాఖాన్ ఏర్పాటు. అర్హులైన ఇల్లు లేని కార్మికులకు ఇండ్ల నిర్మాణంతో పాటు కార్మికుల కాలనీలు ఏర్పాటు చేసిన ఘనత చరిత్ర మన యూనియన్ కు ఉంది అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గడిచిన ఎన్నికలలో కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని సమస్యల పరిష్కారం కొరకు రాష్ట్ర మహాసభల్లో తీర్మానాలు చేసి భవిష్యత్తు కార్యక్రమం చేపట్టడం చర్చించడం జరుగుతుందని కనీస వేతనాల జీవో అమలు చేయాలి మరియు దేశవ్యాప్తంగా ఒకే రకమైన వేతనం ఇవ్వాలి. బీడీ పరిశ్రమపై జీఎస్టి పనులు రద్దు చేయాలి. ఈపీఎఫ్ సంస్థల బీడీ కార్మికుల రాజీనామా అనంతరం కనీస పెన్షన్ న 6000 పెంచాలి. ఈఎస్ఐ ఆస్పత్రిని ప్రతి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయాలి. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎం ఆవాస్ యోజన పథకం ద్వారా అర్హులైన పేద కార్మికులకు ఇల్లు కట్టించి ఇవ్వాలని బీడీ కార్మికులకు ఇందిరమ్మ గృహ నిర్మాణం కింద ఐదు లక్షలు ఇవ్వాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా నాయకులు శనిగారపు ప్రవీణ్,%ు% మండల నాయకులు రాచర్ల సురేష్, వెంగల్దాస్ బుచ్చయ్య. బీడీ కార్మిక సంఘం నాయకురాలుభోగ వనజ, కొడిమ్యాల లక్ష్మి బత్తిని తిరుమల, ఓరుగల లక్ష్మి, పాదం లావణ్య,ఆవుల శ్యామల,మహమ్మద్ షరీఫా,బొమ్మెన జమున, బొమ్మెన మాణిక్యం, ఆరెల్లి రాజు కుంటాల రాజయ్య, దావుల రవి, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ రాజశేఖర్ కుటుంబాన్ని ఆదుకుంటాం

**-రాజశేఖర్‌ను పరామర్శించిన రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరు కంటి చందర్**



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్) :** పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండలం చిన్న రాత్ పల్లికి చెందిన జర్నలిస్ట్ బందెల రాజశేఖర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందు తూ కాలును కోల్పోయి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా బుధవారం టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పరామర్శించారు. ఈ సందర్భంగా రూ. 5వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. పార్టీ తరపున జర్నలిస్టు బందెల రాజశేఖర్ కుటుంబాన్ని ఆదుకుంటామని తెలిపారు. అయన వెంట బీఆర్ఎస్ నాయకులు నారాయణదాసు మారుతి, నూతి తిరుపతి, ఇరుగురాళ్ల శ్రావణ్, వడ్లకొండ మహేందర్, టీ యు డబ్లూ జే జిల్లా అధ్యక్షుడు బుర్ర సంపత్ కుమార్, ఐజేయు జాతీయ కార్యవర్గ సభ్యులు అంకరి ప్రకాష్, రమేష్ లు ఉన్నారు.

## బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించాలి

**-బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్‌కుమార్**





**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్) :** పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని బిజెపి కార్యాలయంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రిపరేషన్ లో భాగంగా బుధవారం పెద్దపల్లి అసెంబ్లీ మండల అధ్యక్షులు, ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీల హామీలు ఇచ్చి అసెంబ్లీ ఎన్నికలలో ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించుకొని కాంగ్రెస్ ప్రభుత్వం గెద్దనెక్కి ఒక్క గ్యారెంటీ కూడా అమలు చేయడం లేదని, సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం జనవరి 26 రోజున గ్యారెంటీలు అమలు చేస్తానని ఒక్క గ్యారంటీ కూడా అమలు చేయడం లేదని, ఇవన్నీ అమలు కావాలంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలంటే త్వరలో జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా మల్కా కొమురయ్య, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా అంజిరెడ్డి ఇద్దరు బిజెపి అభ్యర్థులను అధిక మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. పెద్దపల్లి నియోజకవర్గంలోని అన్ని మండలల నాయకులు కార్యకర్తలు ఎమ్మెల్సీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలి కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు శిలారపు పర్వతాలు, తంగెడ రాజేశ్వరరావు, మండల అధ్యక్షులు పింజర్ల రాకేష్, వేల్పుల రమేష్, కూకట్ల నాగరాజ్, కారంగుల శ్రీనివాస్, సిరివెరి సంపత్, కొప్పుల మహేష్, కందుల శ్రీనివాస్ , ఈర్ల శంకర్, కావేటి రాజగోపాల్, పోల్సాని సంపత్ రావు, మేకల శ్రీనివాస్, రాజన్న పటేల్ వొల్లె తిరుపతి ఉప్పు కిరణ్, ముంజ రాజేంద్రప్రసాద్,గుడ్ల సతీష్, మాటూరి లత, ఉమేష్ వేణు కలువల శ్రీనివాస్ రెడ్డి, రాజ గౌడు, చిలుక తిరుపతి, అనిల్ రావు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాద బాధితుడికి పరామర్శ...

**కరీంనగర్ టౌన్, జనవరి 29(ది క్రైమ్ న్యూస్):**
పెద్దపల్లి జిల్లా మండలం చిన్న రాత్ పల్లికి చెందిన జర్నలిస్ట్ బందెల రాజశేఖర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా బుధవారం టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పరామర్శించారు. ఈ సందర్భంగా రూ. 5వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. పార్టీ తరపున జర్నలిస్టు బందెల రాజశేఖర్ కుటుంబాన్ని ఆదుకుంటామని తెలిపారు. అయిన వెంట బీ ఆర్ ఎస్ నాయకులు నారాయణదాసు మారుతి, నూతి తిరుపతి, ఇరుగురాళ్ల శ్రావణ్, వడ్లకొండ మహేందర్, టీ యు డబ్లూ జే జిల్లా అధ్యక్షుడు బుర్ర సంపత్ కుమార్, ఐజేవ్ జాతీయ కార్యవర్గ సభ్యులు అంకరి ప్రకాష్, టీ న్యూస్ జిల్లా ప్రతినిధి కాల్వ రమేష్ లు ఉన్నారు.

## చదువు, విలువలతో కూడిన వ్యక్తిత్వాన్ని సంపాదించుకోవాలి

**-ఐటీ మంత్రి దుద్దుల్ల శ్రీధర్ బాబు**

**మేడ్చల్ జిల్లా, శామీర్ పేట, బుధవారం 29 (ది క్రైమ్ న్యూస్) :**
చదువుతోపాటు విలువలతో కూడిన వ్యక్తిత్వాన్ని సంపాదించుకోవాలని విద్యార్థులకు ఐటీ మంత్రి దుద్దుల్ల శ్రీధర్ బాబు బోధించారు బుధవారం ఘట్కేసర్ మండలంలోని ప్రతాప సింగారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన వార్షికోత్సవానికి మంత్రి శ్రీధర్ బాబు. పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ఎమ్మెల్యే మల్లారెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన గావించారు. చదువుతోనే విద్యార్థులకు బంగారు భవిష్యత్తు ఏర్పడుతుందని అందుకు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు వారిని వెన్నంటి ఉండి ప్రోత్సహించాలని తెలిపారు ఈ పోటీ ప్రపంచంలో నైపుణ్యంతో చిత్తశుద్ధి కృతనిశ్చయంతో చిన్నారులు ముందుండాలని కోరారు అనంతరం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో ఇన్ఫ్రాస్ట్రక్చర్ అన్ని సౌకర్యాలు అందించడం జరుగుతుందని వీటిని వినియోగించుకుని విద్యార్థులు రేపటి భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్ది కోవాలని కోరారు స్కూల్ ప్రధానోపాధ్యాయులు రవికుమార్ ప్రజాప్రతినిధులకు జిల్లా కలెక్టర్ డీఈవో అందరికీ స్వాగతం పలికారు విద్యార్థులు చేసిన నృత్య కార్యక్రమాలు ఆహుతులను ఎంతగానో అలరించాయి.

## ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న 108 వ్యక్తికి తీవ్ర గాయాలు




(ది క్రైమ్ న్యూస్): కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం అన్నారంలోని హనుమాన్ ఆలయం వద్ద బుధవారం ఉదయం 18 వాహనం ద్విచక్ర వాహనం పరస్పరం ఢీకొన్న ఘటనలో మండలంలోని జగ్గయ్యపల్లిలో జూనియర్ లైన్ మెన్ గా విధులు నిర్వహిస్తున్న బుర్ర కిషన్(43) తలకు తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు108 వాహనంలో కిషన్ ను కరీంనగర్ అపోలో ఆస్పత్రికి తరలించారు. వీణవంకకు చెందిన 108 వాహనం కరీంనగర్ వెళ్తుండగా మానకొండూరు నుండి అన్నారం వైపు వెళ్తున్న ద్విచక్ర వాహనాన్ని అన్నారం వద్ద ఢీకొట్టింది. మానకొండూర్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని ప్రమాద స్థలాన్ని పరిశీలించారు.



## తెలంగాణ స్టేట్ కన్స్ట్రక్షన్ మజ్దూర్ సంఘ్ నూతన కమిటీ నియామకం





కరీంనగర్ టౌన్,జనవరి29(ది క్రైమ్ న్యూస్): భారతీయ మజ్దూర్ సంఘ్ (బి.ఎం.ఎస్)అనుబంధ సంఘమైన తెలంగాణ కన్స్ట్రక్షన్ మజ్దూర్ సంఘ్ ద్వితీయ రాష్ట్ర మహాసభలు సిద్దిపేట లో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాల నుండి దాదాపు 500 మంది భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.తదనంతరం నూతన కార్యవర్గాన్ని , రాష్ట్ర కమిటీని బిఎంఎస్ రాష్ట్ర కార్యదర్శి తూర్పు రామ్ రెడ్డి ప్రకటించారు.ఈ కార్యవర్గంలో కరీంనగర్ చెందిన కర్రకంటి సత్యం కితెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా,కరీంనగర్ జిల్లా కన్వీనర్ గా మొగిలిపాలెం తిరుపతి నియామకమయ్యారు.భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తామని, బిఎంఎస్ బలోపేతానికి , కార్మికుల సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు.

## మండలానికి ఒక్క ఊరికే పథకాలని ఎన్నికల ముందు ఎందుకు చెప్పలే...?

### సుగుర్తి జగదీశ్వర చారి



తిమ్మాపూర్ (ది క్రైమ్ న్యూస్): కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలకేంద్రంలో పైలెట్ ప్రాజెక్టు ద్వారా అమలు చేసిన హామీలతో కాంగ్రెస్ వైఖరిపై బిజెపి శ్రేణులు ఆగ్రహం వ్యక్తంచేస్తూ బుధవారం బిజెపి నాయకులు రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు.అనంతరం బిజెపి మండలాధ్యక్షుడు సుగుర్తి జగదీశ్వర చారి మాట్లాడుతూ..... మాయమాటలతో అధికారంలోకి వచ్చి అన్నీ హామీలు ఇస్తామని ఏడాది తర్వాత మండలానికి ఒక్క గ్రామానికే పథకాలని పేర్కొనటం ప్రభుత్వ దిగజారుడుతనానికి నిదర్శనమని పేర్కొంటూ పైలెట్ ప్రాజెక్ట్ తో ప్రజలను మోసం చేయాలని చూస్తున్న కాంగ్రెస్ ఇప్పటికైనా బుద్ధి మార్చుకోకపోతే తెలంగాణ ప్రజలు క్షమించబోరని స్పష్టంచేశారు. అన్ని గ్రామాల్లో కాంగ్రెస్ మోసపూరిత వాగ్దానాలతో మోసపోయిన ప్రజలకు బిజెపి అండగా ఉండి అనేక రకాలుగా ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తుందని వెంటనే అన్ని గ్రామాల్లో స్యాచురేషన్ పద్ధతిలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని లేదంటే గ్రామాల్లోని కాంగ్రెస్ నాయకులను ప్రజలు తరిమికొట్టే పరిస్థితులు వస్తాయని హెచ్చరించారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర, మండల సీనియర్ నాయకులు ఎడ్ల జోగి రెడ్డి చింతం శ్రీనివాస్, బోనాల మోహన్, ఎర్రోజు లక్ష్మణ్, వేల్పుల రవి, గొట్టేముక్కుల తిరుపతి రెడ్డి, గడ్డం అరుణ్, దురిశెట్టి రమేష్, పబ్బ తిరుపతి, తమ్మన్నవేణి రాజు, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, బుర్ర శ్రీనివాస్, అన్నాడి రమణారెడ్డి, గొల్ల గణేష్ బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హిందువుల మనోభావాలు దెబ్బతీసే విధంగా మాట్లాడడం సరికాదు

ధర్మపురి, జనవరి 29, (ది క్రైమ్ న్యూస్): హిందువుల మనోభావాలు దెబ్బతీసే విధంగా మాట్లాడడం సరికాదని బీజేపీ పట్టణ అధ్యక్షుడు గాజు భాస్కర్ అన్నారు. హిందువుల మనోభావాలు దెబ్బతీసే విధంగా మాట్లాడినటువంటి కాంగ్రెస్ అధ్యక్షుడు కార్గే దిష్టిబొమ్మను బుధవారం ధర్మపురి బిజెపి పట్టణ అధ్యక్షులు గాజు భాస్కర్ ఆధ్వర్యంలో లో స్థానిక గాంధీచౌకి వద్ద దహనం చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరి మనోభావాలు వారికి ఉంటాయని అలాగే హిందువుల మనోభావాలు హిందువులకు ఉన్నాయని ఆయన తెలిపారు. కుంభమేళ అనేది హిందువుల సంస్కృతి సాంప్రదాయాలకు సంబంధించినటువంటి వ్యవస్థ దీన్ని అవమానించే విధంగా హిందువులను రెచ్చగొట్టే విధంగా ఏలా మాట్లాడతారని ఆయన ప్రశ్నించారు. మీకు ఇష్టమైతే కుంభమేళకు వెళ్ళండి లేదంటే ఇంట్లోనే కూర్చోండని వెళ్లిన వారిని విమర్శించే నైతిక హక్కు ఎవరికీ లేదని మరోసారి అలా మాట్లాడితే చూస్తూ ఊరుకోమని ఆయన హెచ్చరించారు. అలాగే ఒక నక్సలైట్ నాయకుడు ఎంతో మంది అమాయకుల ప్రాణాలు బలిగొన్నటువంటి గద్దర్ కు ఏ విధంగా పద్మశ్రీ అడుగుతున్నారని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులే సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. గద్దర్ తన కుటుంబ సభ్యులందరినీ అమెరికా పంపించి అమాయక ప్రజలను అడవి దారి మళ్లించినటువంటి వ్యక్తిని ఏ విధంగా పద్మశ్రీకి ప్రపోజ్ చేస్తారని సమాధానం చెప్పాలని పేర్కొన్నారు. అలాగే రాజ్యాంగాన్ని అవహేళన చేసినటువంటి వ్యక్తి, దేశంలో రాజ్యాంగ బద్ధంగా జరిగే ఎన్నికలను బూటకపు ఎన్నికలు అని అన్నటువంటి వ్యక్తిని ఎలా పద్మశ్రీ కి ప్రపోజ్ చేస్తారని దీనికి కాంగ్రెస్ నాయకులు సమాధానం చెప్పాలని కోరారు. అదేవిధంగా కాంగ్రెస్ నాయకులు చెప్పినటువంటి గద్దర్ కు ఏ విధంగా పద్మశ్రీకి అర్హులు గా రాష్ట్ర ప్రభుత్వం తరపున ఎలా పంపించిండ్రో తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాలని బీజేపీ పట్టణ అధ్యక్షుడు గాజు భాస్కర్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గాజు భాస్కర్, జిల్లా కార్యదర్శి పిల్లి శ్రీనివాస్, ఓబీసీ మోర్చా కార్యదర్శి ఆకుల శ్రీనివాస్, మాజీ అధ్యక్షులు బెజ్జారపు లవన్ కుమార్, తిరుమందాస్ సత్యనారాయణ, ధీవిట్టి శ్రీధర్ మండలోజి సూరజు, ఆనందస్ నవీన్, బాకీ అనిల్, సుంకు మధుసూదన్, బండారి గణేష్, కాశెట్టి హరీష్, సోమిశెట్టి శివ సాయి, అప్పం శ్రీనివాస్, తోట శ్రీనివాస్, కలకుంట రాజు, నరసయ్య, మామిడి శ్రీకాంత్, తాటి కంటి హరీష్ పాల్గొన్నారు.


## బండి సంజయ్ దిష్టి బొమ్మ దహనం చేసిన యువజన కాంగ్రెస్ నాయకులు

ధర్మపురి, జనవరి 29, (ది క్రైమ్ న్యూస్): ప్రజా యుద్ధ నౌక గద్దర్ పై కేంద్ర మంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ ధర్మపురి పట్టణంలో గాంధీ విగ్రహం వద్ద యువజన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బండి సంజయ్ దిష్టి బొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ధర్మపురి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అశోద అజయ్ మాట్లాడుతూ కేంద్రమంత్రి బండి సంజయ్ మతిస్థిమితం కోల్పోయి మాట్లాడుతున్నారని ఆయన తెలిపారు. గద్దర్ చేసిన ప్రజా పోరాటాలు తెలియక మాట్లాడుతున్నారా లేక 70 సంవత్సరాలుగా ప్రజల కోసం గద్దర్ గొంతు ఆడింది, పాడింది తెలియక మాట్లాడుతున్నారా అని పేర్కొన్నారు. రజాకార్ల పాలన మీద యుద్ధం చేసింది గద్దర్ కాదా పాటలు, సాహిత్యం ద్వారా ప్రజల్ని చైతన్యపరిచిన ఉద్యమ దీపిక గద్దర్ కాదా అని యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అశోద అజయ్ ప్రశ్నించారు. దొరల పాలనకు దడ పుట్టించిన వీరుడు గద్దర్ కాదా 1969 పుట్టిన ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో పొడుస్తున్న పొద్దు మీద నడుస్తున్న గానమా అని పాటతో ఉద్యమానికి ఊపిరి పోసింది గద్దర్ కాదా అని బండి సంజయ్ ని విమర్శించారు.

తెలంగాణ ఉద్యమంలో విద్యార్థుల ప్రాణాలు కోల్పోతుంటే చూసి చలించి ముందుండి ఉద్యమాన్ని నడిపిన యుద్ధ నౌక గద్దర్ కాక ఇంకెవరని, పల్లె పట్టణ ప్రజలను చైతన్యం చేస్తూ చివరి వరకు ప్రజల కోసమే తన జీవితాన్ని త్యాగం చేసిన ఒక విప్లవాగ్ని గద్దర్ కాదా అని ఆయన పేర్కొన్నారు.గద్దర్ గారి గురించి కనీస అవగాహనా లేని బండి సంజయ్ ఇకనైనా గద్దర్ గారి పై చేసిన వ్యాఖ్యలని ఉపసంహరించుకోవాలని యూత్ కాంగ్రెస్ తరుపున డిమాండ్ చేస్తున్నామని ధర్మపురి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అశోద అజయ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ధర్మపురి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అశోద అజయ్, ఉపాధ్యక్షులు పాల గణేష్, రాందేని మొగిలి, ధర్మపురి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అప్పం తిరుపతి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చిపిరిశెట్టి రాజేష్, సర్ద సాయి, ఎన్ ఎస్ యు ఐ నియోజకవర్గ అధ్యక్షులు అప్పం శ్రవణ్, కాశెట్టి రాజు, గణేష్, భరత్, గంగాధర, శౌకత్, మల్లేష్, రాము, కార్తిక్, విఘ్నేష్, యశ్వంత్, మరియు యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయంలో వసంత పంచమి ప్రత్యేక పూజలు

ధర్మపురి, జనవరి 29, (ది క్రైమ్ న్యూస్): జగిత్యాల జిల్లా ధర్మపురి శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి ఆలయంలో వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయ అధికారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానమునకు వసంత పంచమి పర్వదినం సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు తరలి వచ్చి ముందుగా పవిత్ర గోదావరి నదిలో స్నానం చేసి స్వామి వారిని అలాగే అనుబంధ దేవాలయంలో గల స్వామివార్లను దర్శించుకొని



మొక్కులు తీర్చుకున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్ తెలిపారు. అనంతరం బుధవారం వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రధాన దేవస్థానం మరియు అన్ని అనుబంధ దేవాలయాలలో గల శ్రీ స్వామివార్లకు అభిషేకం హారతి మంత్ర పుష్పం కార్యక్రమంలు అత్యంత వైభవంగా నిర్వహించబడినదని అలాగే సాయంత్రం 5 గంటలకు శ్రీ స్వామివారి ఊరేగింపు సేవలు ఇసుక స్తంభం వరకు వెళ్లి వసంతోత్సవం కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఆలయ ఇఓ శ్రీనివాస్ తెలిపారు.

## పట్టభద్రుల సమస్యల పరిష్కారానికై మీ ముందుకు వస్తున్న ఆశీర్వదించండి

### -స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు



**కరీంనగర్ టౌన్, జనవరి29(ది క్రైమ్ న్యూస్):** ఎమ్మెల్సీ ఎలక్షన్ ప్రచారంలో భాగంగా పెద్దపెల్లి జిల్లా బసంత్ నగర్ ఎన్ టి పి సి గోదావరిఖనిలలో పాఠశాలల్లో తిరుగుతూ పాఠశాల యజమాన్యాలతో పట్టబద్రులతో సమావేశమై పట్టభద్రుల స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థిగా మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించాల్సిందిగా కోరిన పట్టభద్రుల ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు పట్టభద్రులను ఉద్దేశించి మాట్లాడుతూ మనము చదువుకున్న విజ్ఞులమని ఎవరు ఎన్ని ప్రలోభాలకు గురి చేసిన ప్రజల కొరకు ప్రజాసేవ కొరకు పరితపించే తనను గెలిపిస్తే ఒక ఎమ్మెల్సీ అభ్యర్థిగా కాకుండా ఒక సేవకుడిలా మీ సమస్యల కొరకై శాసనమండలిలో గర్జిస్తానని మీ సమస్యలు ఎటువంటివైనా వాటిపై పోరాడి ఆ సమస్యల పరిష్కారానికై కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపెల్లి జిల్లా ట్రస్మా అధ్యక్షులు ఏ కేశవరెడ్డి, పెద్దపెల్లి జిల్లా ట్రస్మా కార్యదర్శి బుచ్చిరెడ్డి కరస్పాండెంట్లు జాఫర్, బంధారపు యాదగిరి గౌడ్, ఓదేలు, అనంతుల శ్రీనివాసు, పండుగ రమేష్,కుమ్మరి నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## మానేరులో మట్టి రోడ్డు

### - వాహనదారుల దగ్గర పైసలు వసూలు..లి

### -వాహనానికి ఒక్కొక్క రేటు

### బాధ్యులపై చర్యలు తీసుకోవాలి

### - సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్



**భూపాలపల్లి, జనవరి - 29:(ది క్రైమ్ న్యూస్) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని టేకుమట్ల మండలంలో రెండుచోట్ల మానేరు వాగులో మట్టి రోడ్డు వేసి వాహనదారుల దగ్గర నుండి పైసలు వసూలు చేస్తున్నారని,సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ, బహుజన సమాజ్ పార్టీ నాయకులు తహసిల్దార్ కు వినతిపత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గర్మిళ్ల పెల్లి, ఓడేడు మధ్యలో ఉన్న మానేరు వాగులో మరియు బోర్నపల్లి, కిష్టంపేట మధ్యలో ఉన్న మానేరు వాగులో మట్టి రోడ్లు, మరియు టోల్ గేట్లను ఏర్పాటు చేసి వాహనదారుల నుండి డబ్బులు వసూలు చేస్తున్నారు. టూ విల్లర్ కు ఒక రేట్ ఫోర్ విల్లర్ కు మరో రేటు అక్రమంగా వసూలు చేస్తూ మోసంచేస్తున్నారని, తెలియజేశారు. ఇవ్వకపోతేమరీ బెదిరించి వసూలు చేసి జేబులు నింపుకుంటున్నారని పేర్కొన్నారు. తక్షణమే వీళ్ళ పైన చట్ట పరమైనచర్యలు తీసుకొని, వాహనదారుల నుండి ఎలాంటి రుసుము చెల్లించకుండానే ఉచితంగా రాకపోకలు ఉండే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

## మంత్రి శ్రీధర్ బాబు చొరువతో నిధులు మంజూరు

**రామగిరి(ది క్రైమ్ న్యూస్)జనవరి 29:-** మంథని నియోజకవర్గంలోని వివిధ మండలాలలో టీజీఎస్ ఎన్పీడీసీఎల్ మరమ్మత్తులు, అభివృద్ధి పనులు కోసం రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు చొరువతో రూ 47.15 లక్షల నిధులు మంజూరు అయినట్లు మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ తెలిపారు. మంథని మండలంలోని శ్రీపాద కాలనీకి రూ 2.5 లక్షలు, ముత్తారం మండలంలోని మచ్చుపేటకు (బగుల్ల గుట్ట)రూ 12 లక్షలు, కమాన్ పూర్ మండలంలోని రొంపికుంటకు రూ 9.5 లక్షలు, రామగిరి మండలంలోని రాజాపూర్ కు రూ 5.40 లక్షలు, లద్నాపూర్ కు రూ 6.30 లక్షలు, గొల్లపల్లి కి రూ 1.70 లక్షలు, సుందిళ్లకు రూ 3.5 లక్షలు, రామయపల్లికి రూ 4.16 లక్ల నిధులు మంజూరైనట్లు ఆయన వివరించారు.

## ప్రజాస్వామ్యంను గౌరవించని గద్దర్‌కు పద్మశ్రీ అవార్డు ఎలా ఇస్తారు



**కమలాపూర్ (ది క్రైమ్ న్యూస్ ):** హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలి వద్ద కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ చిత్ర పటానికి పాలాభిషేకం కార్యక్రమం లో భారతీయ జనతా పార్టీ కమలాపూర్ మండల అధ్యక్షులు ర్యాకం శ్రీనివాస్ మాట్లాడుతూ గద్దర్ కు పద్మశ్రీ అవార్డు ఎందుకు ఇవ్వలేదని రాష్ట్ర ముఖ్యమంత్రి అనడం విడ్డూరంగా ఉందని వారన్నారు.. ఆయనకు ఎందుకు ఇవ్వాలో తెలుపాలని బండి సంజయ్ కుమార్ అన్నందుకు కాంగ్రెస్ నాయకులు కేంద్ర మంత్రి దిష్టి బొమ్మ దహనం చేయడం సిగ్గుమాలిన చర్య అని కమ్యూనిస్టు బావాజాలాలతో విప్లవ సాహిత్యం వెంట బెట్టుకొని తిరుగుతూ ఎంతో మంది చదువుకున్న యువత ను అడవి బాట పట్టించిన గణత గద్దర్ ది అని వారు ఆరోపించారు... కాంగ్రెస్ మైండ్ గేమ్ రాజకీయాలు చేస్తున్నారని ఇచ్చిన హామీలను పక్కన పెట్టి పద్మశ్రీ ల పేరుతో రాజకీయం చేస్తున్నారని .. పైలట్ ప్రాజెక్టు ల పేరుతో అసలు ఎగ్గొట్టి కొసరు ఇవ్వాలని చూస్తున్నారని ఈ రోజుల్లో ప్రజలు అంత అమాయకులు కాదని తగిన సమయం లో కాంగ్రెస్ కు కర్రుకాల్చి వాత పెడు బిజేపీ నాయకులు భోగి భిక్షపతి.మాజీ సర్పంచ్ సారయ్య.జెట్టి సారంగ పాణి ఇనుగాల రత్నాకర్ చేలిక శ్రీనివాస్ భూపతి ప్రవీణ్ , రాజ్ మహ్మద్, జక్కుల రమేష్ , పెంద్యాల ప్రభాకర్. రావుల ఆకాశ్ .మెడిపెల్లి, రాజు, చిట్టి సుందరయ్య ,బండారి సుధాకర్. తుర్పటి భాస్కర్ బుర్ర కుమార్, వరికోలు రాజేందర్, గోళ్ళ తిరుపతి, బొల్లెన శివ, తోట రాంప్రసాద్, రవి, అత్తే అన్వేష్ పాల్గొన్నారు...

## విద్యార్థులకు పండ్లు పంపిణీ



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)జనవరి 29:-** రామగిరి మండలంలోని ముస్త్యాల సుందిళ్ల గ్రామాల్లోని పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు పండ్లు పంపిణీ చేసిన ముస్త్యాల తాజా మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య విద్యార్థిని విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. తాను సర్పంచ్ గా ఉన్న సమయంలో విద్యార్థులకు పండ్లు పంపిణీ చేయడం జరిగిందని దాన్ని అలాగే కొనసాగిస్తామని గత ఐదు సంవత్సరాలుగా విద్యార్థిని విద్యార్థులకు పండ్లు పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. ప్రతి బుధవారం ఆయా పాఠశాలల్లో సుమారు 400 మంది విద్యార్థులకు పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. ఈ బుధవారం పండ్లు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. సమాజ సేవ చేసే వాళ్లకు పదవులతో సంబంధం లేదని అన్నారు. ప్రతి బుధవారం విద్యార్థులకు పండ్ల పంపిణీ ఉంటుందని లావణ్య అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఏపీఏ ఏరియాలో పర్యటించిన పర్యావరణ జీఎం



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)జనవరి 29:-** సింగరేణి సంస్థ కార్పొరేట్ పర్యావరణ విభాగం జనరల్ మేనేజర్ బానోత్ సైదులు బుధవారం ఏపీఏ ఏరియాలో పర్యటించారు. పర్యావరణ విభాగం జనరల్ మేనేజర్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన తరువాత మొదటిసారిగా ఏపీఏ ఏరియాలో పర్యటించిన సందర్భంగా జి.యం. కార్యాలయంనందు ఏపీఏ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు వారిని శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం వారు రామగుండం-1,2,3 ఏపీఏ ఏరియాల పర్యావరణ విభాగం అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో కేంద్ర పర్యావరణ విభాగం వారి నిబంధనలు, విధి విధానాలు, సూచనలకు అనుగుణంగా ఏరియాలలో తీసుకుంటున్న చర్యల గురించి చర్చించారు.ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజినీర్ వై యాదయ్య, డీజీమ్ పీడీ సుధాకర్ పర్యావరణ విభాగం అధికారులు పాల్గొన్నారు.

## మౌని అమావాస్య సందర్భంగా కాళేశ్వరంలో పోటెత్తిన భక్తులు



**కాళేశ్వరం జనవరి 29( ది క్రైమ్ న్యూస్) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలో మౌని అమావాస్య పురస్కరించుకొని త్రివేణి సంగమం వద్ద పుణ్య స్నానాలు ఆచరించేందుకు బుధవారం ఉదయం నాలుగు గంటల నుండే భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. శ్రాద్ధ కర్మలు నిర్వహించారు.అనంతరం స్వామి వారి గర్భగుడిలో అభిషేక పూజలు నిర్వహించారు. దీంతో ఆలయ పరిసరాలు గోదావరి తీరంలో భక్తుల కోలాహలం నెలకొంది. మహారాష్ట్ర, చతిస్గడ్ నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. దీంతో క్యూ లైన్ లో భక్తులు కిక్కిరిశారు .భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్టు దేవస్థానం ఈవో మహేష్ పర్యవేక్షకులు బుర్రి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఆలయ పరిసరాలు,గోదావరి తీరం వద్ద వాహనాలు పార్కింగ్కు వద్ద భక్తులకు ఎలాంటి అంతరాయం కలగకుండా కాళేశ్వరం ఎస్సై పర్యవేక్షించారు.